# అరవింద సావిత్రి

## మాస్టర్ శార్వరి



మొదటి భాగం

## యోగదర్శనం

రెండవ భాగం

## సత్యదర్శనం

మూడవ భాగం

## విశ్వదర్శనం

శార్వరీయ యోగసాహిత్యం - 6

# అరవింద సావిత్రి

## మార్మిక సాంకేతిక వచనకవితా ప్రబంధం

మొదటి భాగం

# యోగదర్శనం



అనుసృజన

## మాస్టర్ శార్వరి

శార్వరి ధ్యానక్షేత్రం ప్రచురణ

# విషయప్రస్థానం

## మొదటి భాగం : యోగదర్శనం


శార్వరీయ 'సావిత్రి' - డా॥ వాసిలి వసంతకుమార్ **6**
ఇది నా మాట - మాస్టర్ శార్వరి **11**

**మొదటి పుస్తకం : మహోదయం**

మహోదయం **16**
సృష్టి **30**
రాజయోగం : ఆత్మవిముక్తి **45**
గుప్తవిద్య **76**
రాజయోగం : ఆత్మస్వాతంత్ర్యం-ఔన్నత్యం **112**

**రెండవ పుస్తకం : అన్వేషణ**

అన్వేషణ **136**
ఆరాధన **143**
జీవుని ఆవాసం - నవ్యసృష్టి **152**
వర ప్రసాదం **173**
శైశవం **192**
కౌమారం **205**
ప్రేరణ **217**
అన్వేషణ **227**

**మూడవ పుస్తకం : స్పందన**

స్పందన **240**
ప్రణయాంకురం **244**
సమాగమం **255**
విధి విలాసం **272**
విధి విన్యాసం **302**


## రెండవ భాగం : సత్యదర్శనం


శార్వరీయ 'సావిత్రి'- డా॥ వాసిలి వసంతకుమార్ 341
సుహృల్లేఖ - శ్రీ ఎస్.వి. భుజంగరాయశర్మ 350

**నాల్గవ పుస్తకం : యోగవిభూతి**

ప్రణయం 354
ఆత్మ శోధన 367
గవేషణ 385
శక్తిత్రయం 404
ఆత్మ దర్శనం 428

**అయిదవ పుస్తకం : నిర్వాణం**


| | |
|---|---|
| నిర్వాణం | 442 |
| త్వమేవాహం | 467 |
| మృత్యువు | 476 |
| మహాశూన్యం | 483 |
| కాళరాత్రి | 497 |


**ఆరవ పుస్తకం : పరనిర్వాణం**


| | |
|---|---|
| పరనిర్వాణం | 516 |
| మృత్యుసందేశం | 526 |
| ప్రేమ-మృత్యువు | 543 |
| కల-ఇల | 569 |


**ఏడవ పుస్తకం : మహాపరనిర్వాణం**


| | |
|---|---|
| మహాపరనిర్వాణం | 606 |
| పునరాగమనం | 660 |


## మూడవ భాగం : విశ్వదర్శనం


| | |
|---|---|
| శార్వరీయ 'సావిత్రి'- డా॥ వాసిలి వసంతకుమార్ | 679 |


**ఎనిమిదవ పుస్తకం : దివ్యజ్ఞానం**


| | |
|---|---|
| విశ్వయానం | 683 |
| సూక్ష్మలోకం | 694 |
| జీవితం:పతనోన్నతాలు | 711 |
| అల్పప్రాణి లోకాలు | 732 |
| చీకటి దేవతలు | 758 |
| దివ్య మా లోకాలు | 786 |
| నరకంలోకి ..... | 824 |
| మాయామేయ జగత్తు | 847 |


**తొమ్మిదవ పుస్తకం : దివ్యజీవనం**


| | |
|---|---|
| గంధర్వ లోకం | 866 |
| మనోమయ లోకాలు | 873 |
| మహర్లోకాలు | 903 |
| సత్యసాయుజ్యం | 926 |
| మానసాత్మ | 934 |
| విశ్వాత్మ | 942 |
| మహర్లోకాలు | 952 |
| ముగింపు మాట : మాస్టర్ శార్వరి | 960 |
| యోగసాధకులకు వెలుగుబాట - శ్రీశార్వరి | 963 |


**అనుబంధం**


| | |
|---|---|
| ఆంధ్ర మహాసావిత్రి - శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ | 968 |
| విశ్లేషణ - శ్రీ సంజీవదేవ్ | 981 |
| సమీక్షణం - డా॥ బెజవాడ గోపాలరెడ్డి | 991 |
| సవితాపురస్తాత్ - డా॥ అరిపిరాల విశ్వం | 993 |
| నీరాజనం - డా॥ ఎం. శివరామకృష్ణ | 1007 |
| సంపూర్ణ కవితా యోగం : సావిత్రి - డా॥ వి.వి.ఎల్. నరసింహారావు | 1010 |
| ఒక అక్షరార్చన - డా॥ వాసిలి వసంతకుమార్ | 1022 |

# మహోదయం

ఎక్కడో కథమధ్యలో వచ్చే క్లయిమాక్స్‌తో కావ్యం ఆరంభమయింది. గతం క్షణంలో 'ఫ్లాష్‌బాక్' అవుతుంది. సత్యవంతుడు మరణించవలసిన రోజు అది ... అంటే నారదమహర్షి పెట్టిన గడువు ఆరోజుతో పూర్తి అవుతుంది. సత్యవంతుడు సకల సద్గుణోపేతుడు అయినా అల్పజీవి. ఏడాదికన్నా బ్రతకడు అని చెప్పాడు నారద మహర్షి. అయినా సావిత్రి అతనినే వరించింది. ఆరోజు కోసమై ఎదురుచూచింది. ఆరోజు రానేవచ్చింది!

"అది పరమాత్మ జాగృతం కాని బ్రాహ్మీ ముహూర్తం ..." రాత్రి గడుస్తున్నది. ఉషోదయం కానున్నది. ఆమెకు మూడు రోజులుగా కంటిపై కునుకులేదు. త్రైరాత్ర వ్రతం చేస్తున్నది. 'సావిత్రి' మద్ర ప్రభువైన అశ్వపతి కుమార్తె. అయినా రాజ్యభ్రష్టుడై అరణ్యవాసం చేస్తున్న ద్యుమత్సేనుని కుమారుడు సత్యవంతుని ఏరికోరి వివాహం చేసుకున్నది. అత్తమామలతో, భర్తతో అరణ్యంలోనే కాపురం ప్రారంభించింది. సావిత్రీ సత్యవంతుల ప్రణయం మానసికం. ఇద్దరూ ఏడాదికాలం సుఖంగానే వున్నారు. కానీ సత్యవంతునికి అంతిమ ఘడియలు సమీపిస్తున్నాయని 'సావిత్రి'కి తెలుసు. అదే ఆమె కలవరం. అటు ఆసన్న మృత్యువుపై దృష్టి.

ఇక్కడ జీవి ఆరాటం అంతా చిత్ర విచిత్ర సంకేతమయం. దానిలోకి చొచ్చుకుపోవడం దుస్తరం. అక్కడక్కడ మెరుపులు మెరుస్తాయి. చిత్రాలు కనిపిస్తాయి. ఒక చిత్తరువు, ఒక రూపం సింబాలిక్‌గా కనిపించి క్రమంగా విస్తరిస్తుంది. అది క్రమంగా ఆకాశమంత విశాలం అవుతుంది.

మొదటగా కనిపించేది నిశి. గాఢాంధకారం. రాత్రి అంతా అలుముకున్న చీకటి వేరు, ఉషస్సుకు ముందర పరుచుకునే చీకటి వేరు. కన్ను పొడుచుకున్నా కనిపించని చీకటి ఉషోదయానికి ముందర ఏర్పడుతుంది. ఆ గాఢాంధకారాన్ని చీల్చుకుని ఉషఃరేఖలు ప్రసరిస్తాయి. ఉషస్సు రాకతో చీకట్లు విచ్చుకుంటాయి.

ఆ 'ఉషోదయం' మనిషిలో కలిగే చైతన్యం. ఉషఃకాంత నిద్రమత్తు వదలించుకుని దివ్యత్వం పొందింది. మనస్సు అజ్ఞానం నుండి, అంధకారం

నుండి క్రమంగా బయటపడి వెలుగులు నింపుకుని పరిణామ క్రమంలో చివరకు దివ్యం కావాలి. ప్రతి చిన్నజీవి పరమాత్మ కావాలి. అణువు బ్రహ్మాండం కావాలి.

మానవులు మేల్కొన్నారు. నిత్యకృత్యాలు ప్రారంభించారు. సావిత్రికి ఆరాత్రి నిద్రలేదు. ఆమె మనస్సు అక్కడలేదు. అందరూ పనులలో మునిగిపోయినా, ఆమె హృదయం రానున్న ఆపదను ఆలోచిస్తోంది. పైకి కర్తవ్య నిర్వహణ చేస్తున్నా అంతరంగంలో అలజడి, ముఖంపైన ప్రశాంతత.

అమరత్వాన్ని కాంక్షించే వారికది మహోదయం. స్వర్గాన్ని చేరాలన్నా, భగవంతుని చేరాలన్నా అంత తేలికైన పనికాదు. 'సావిత్రి' రాకుమారి. తండ్రి చాటున ఉన్నంతకాలం సుఖాలు, భోగాలు అనుభవించింది. తాను వరించిన సత్యవంతుని పెళ్లాడి కష్టాలు తెచ్చుకుంది. ప్రేమ కోసం, ప్రేమ విజయం కోసం, మానవ విముక్తి కోసం, దివ్యత్వం కోసం, అమరత్వం కోసం ఆమె జన్మించింది. 'సావిత్రి' జగన్మాత. సత్యవంతుడు 'సత్య' ప్రతినిధి. 'సత్యం' మొదట మృత్యువాతపడ్డది. అంటే అజ్ఞానంలో చిక్కుకున్నదన్నమాట. సావిత్రి తానుగా, తన ప్రేమతో సత్యాన్ని జయించింది. 'ఆత్మజ్ఞానం'తో 'సత్యాన్ని' పొందడమే మానవజీవిత పరమావధి.

అది సావిత్రికి, ముంచుకొస్తున్న మృత్యువుకు, దివ్యజీవన సాధనకు మధ్యతలెత్తిన సమస్య. అయితే పరమాత్మకు, అదే విస్తరిస్తున్న చైతన్యానికి, జీవునికి మధ్య ఏర్పడిన సమస్య. జగత్తుకు మహోదయం, సావిత్రికి ఉషోదయం. మరికొన్ని గంటలలో సావిత్రి యముని కలుసుకోవాలి. యముని రాక ఆమె జీవితంలో క్లిష్టమైన ఘడియ. తన కర్తవ్యాన్ని విస్తరించి విధికి తలవంచడం అన్న ప్రశ్నే లేదు. సావిత్రిలో దివ్యాంశ ప్రవేశించింది. ప్రాపంచిక బంధనాల నుండి మానవతను ఉద్ధరించాలని నిర్ణయించింది. అది దివ్య సంకల్పం. అది సావిత్రి సంకల్పం. ఆ ఈశ్వర సంకల్పానికి సావిత్రి ఆలంబనం అయింది.

విధి బలీయం అన్నారు ఋషులు, మహర్షులు. నిజానికి సావిత్రి ప్రయత్నం సఫలం కావడానికన్న విఫలం కావడానికే అవకాశాలు ఎక్కువ. అయినా సావిత్రి ముందడుగువేసింది. వెనుదిరిగి చూడదలచలేదు. అది తన కర్తవ్యంగా భావించింది. 'విధి' అనే రణరంగంలో పోరాటానికి సిద్ధమైంది.

**అ**ది పరమాత్మ జాగృతంకాని బ్రాహ్మీముహూర్తం.

ఆ మహత్తర దివ్యఘటనా పథానికి ఆవల
అంతరించనున్న మహాంధకార నిశీధం, ఒంటరిగా
వెలుగులేని తన అనంత అంధకార మందిరంలో
మహానిశ్శబ్దంలో, నిశ్చలంగా పరచుకున్నది.

ఆ మహాతమస్సు అంధకార బంధురం, అభేద్యం
చక్షు రహితమై శూన్య నిశ్శబ్ద సంగీతంలో
అరూప స్థితిలో అనంతం ఇమిడిపోయి వుంది.
ఆద్యంతాలు లేని శూన్యమే విశ్వాన్ని ఆక్రమించింది.

ఆద్యంత రహితమైన శూన్యం మధ్యన
ఆద్యంతాలు లేని మహాశక్తి ఆత్మగా అవతరించింది.
అంధకార బంధురమైన తమోగర్భాన్ని చీల్చుకుని
అభేద్యమైన సృష్టి రహస్యాన్ని ఛేదించుకుని
సుదీర్ఘ, సువిశాల మృత్ ప్రపంచంలో పయనించి
శూన్య రోదసిలో తన గమ్యాన్ని చేరాలని ఆరాటపడ్డది.

అన్ని వస్తువులకు ఆది, ఆరంభం అంధకారమే
అన్నింటికీ అచలమైన అగోచరమే మూలం.
సృష్టి చర్య అప్రయత్నంగా సాగిపోతూ వుంది.
ఒక అగోచర సంకల్పం దీనిని నడిపిస్తూ వుంటుంది
అజ్ఞాత శక్తులేవో విశ్వాన్ని మగతగా నిద్ర పుచ్చుతాయి
అవి నిద్రలో కదలినప్పుడు ఖగోళాలకు వెలుగులు
మన జీవితాలన్నీ ఆ నిద్ర మత్తులో జోగాడుతుంటాయి.

ఆ మహత్తర శూన్య రోదసీ సమాధి నుండి
ప్రాణం, చైతన్యం లేని ఒక అరూప స్పందన
ఆత్మ రహితమైన మహాశూన్యంలో ఒక ఛాయ
ఆలోచనా రహితమైన స్వప్నాలలోకి జారినట్లు.
భూమి నిరాధారంగా శూన్య అగాధాలలోకి వచ్చింది.

శార్వరీయ యోగసాహిత్యం - 7

# అరవింద సావిత్రి

## మార్మిక సాంకేతిక వచనకవితా ప్రబంధం

రెండవ భాగం

# సత్యదర్శనం



అనుసృజన

## మాస్టర్ శార్వరి

శార్వరి ధ్యానక్షేత్రం ప్రచురణ

# ప్రణయం

**వి**ధి నిర్నిరోధమైనప్పుడు మన ఇచ్ఛాసంకల్పాలు నిరర్థకం అవుతాయి. అసలు వైరుధ్యం సృష్టిలోనే వుంది. మనిషికి తనను తాను చక్కదిద్దుకునే స్వేచ్ఛ వుంది – సంకల్పం తాను చేయగలడు. తన సంకల్పాన్ని మార్చుకునే శక్తి మనిషికి లేదు. ఫలితం అనుభవించవలసిందే. మనం నాటే విత్తనాలు పంటలు పండిస్తాయి. మన సంకల్పాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అవీ, ఇవీ దైవనిర్దేశాలే.

చేసిన పాపాలకు ఫలితం మృత్యువు – అయితే పుణ్యం చేసినవాడూ మరణించవలసిందే – భగవంతునికి అసాధ్యం ఏదీలేదు – మనిషికి అసాధ్యం అయింది దైవానికి సాధ్యం. అయితే మానవత్వానికి, దివ్యత్వానికి సరిహద్దు ఏది? మనిషి పరిస్థితులకు బానిస, కర్మకు బద్ధుడు – మృత్యువు, కామం, అసహాయత మనిషిని లోబరచుకుంటాయి – అజ్ఞానస్థితి నుండి జ్ఞానస్థితి వరకు ఉన్నది మానవతే. పశుస్థితికి, దైవస్థితికి మధ్యనున్నది మానవత. కనుక ప్రయత్నంవల్ల మనిషి కర్మబంధంనుండి తప్పించుకొన వీలున్నది.

నారదమహర్షి భవిష్యత్తు గురించి వివరించినా, సావిత్రి సత్యవంతునే వివాహమాడ దలచిందంటే, విధి బలీయమనికాదు. విధిని తప్పించుకొన వీలున్నదనే. సావిత్రి హృదయానికి తెలుసు. కానీ ఆమె మానవిగా, ప్రపంచ విధానాన్ని దాటి పోదలచలేదు – సత్యవంతునికే తన సర్వస్వం అర్పించింది. తల్లిదండ్రుల్ని వదలి, ప్రియుని చేరింది – కోరి అరణ్యవాసాన్ని, ఆశ్రమ జీవితాన్ని వరించింది.

దివ్యమైన ప్రేమ, మానవసహజమైన కామం వివాహంతో పవిత్రంగా 'సంయోగం' అవుతాయా? సావిత్రి తనలోని దివ్యాంశను మరచి, మానవ యువతిగా ప్రవర్తించింది కానీ మహర్షిమాటలు మరచిపోలేదు. అవి ప్రతి క్షణం జ్ఞాపకం వస్తూనేవున్నాయి – ఆ రహస్యమేదో తనకే తెలుసు. అత్త మామలకు తెలియదు, భర్తకు తెలియదు – సూచనగానైనా ఎవరికీ చెప్పలేదు. ప్రేమమైకంలో ఆబాధను మరచిపోవాలని యత్నించింది. విఫలమైంది.

సత్యవంతునితో ఎంత సుఖించినా తృప్తిలేదు – ఆలింగనాలు, ప్రేమబాసలు లోపలి గాయాన్ని మాన్పలేకపోయాయి.

తన ఆనందాన్ని, సుఖాన్ని ఇతరులకు పంచియిస్తూ వారి బాధల్ని తను పంచుకుంది – రోజులు గడుస్తున్నకొద్దీ క్షణకాలవియోగం కూడా బాధగానే పరిణమిస్తున్నది – ఆమె హృదయక్షోభ సత్యవంతుడు గ్రహించలేదా? ఆమె చెప్పలేదు సరే! లీలామాత్రంగానైనా అనుమానించలేదా!

తాను సంపూర్ణంగా ప్రేమించాడు. ఆమె తృప్తికోసం చేయగలిగినంత చేశాడు. నిత్యకృత్యాలకు పోను మిగిలిన కాలాన్ని ఆమె సన్నిధిలో, కౌగిలిలో గడిపాడు – ఆమె ఆలోచనలే వేరు! తాను సత్యవంతుడు మరణించగానే అతనితో పరలోకాలకు వెళ్లడమా! మానడమా! వెళ్లగలదు. అక్కడ నిత్య యవ్వనంతో, అమరులై సుఖభోగాలు అనుభవించవచ్చు. కానీ సత్యవంతుని తలిదండ్రులు ముసలివారు! వారిసేవ చేయడానికి తాను తప్ప ఎవరులేరే! వారికోసం తను బ్రతికితీరాలి. లోకం బాధ అంతా సావిత్రి గుండెలో గూడు కట్టుకున్నది. తన బాధనే ప్రపంచం బాధగా స్వీకరించింది.

సుఖసంతోషాలతో గడపవలసిన ఒక్క సంవత్సరకాలం ఆలోచనా భారంతో గడిచిపోయింది – ఆమె ఉన్నది అరణ్యంలో, ఆమెలో ఉన్నది అరణ్య ప్రశాంతి.

ముందుగా చూడగలిగిన మార్గంలో విధి ఆమెను వెన్నాడింది.

**మ**నిషి ఆశలు, ఆశయాలు అతని లక్ష్యానికి
అనుకూలంగా, అగోచర గమ్యానికి చేర్చేవిధంగా,
అతని సంకల్పం గుడ్డిగా, జీవితరథాన్ని నడిపిస్తాయి.
అంతర్విధి అతని చర్యలను, కర్మలను రూపుదిద్దుతుంది.
అందుకు అనుగుణంగానే రూపం, బుద్ధి ఏర్పడి ఉంటాయి.
వాని మాతృకలు అతని ఆత్మలో గుప్తంగా ఉంటాయి.
భౌతిక జీవితాన్ని పదార్థం రూపుదిద్దుతుంది
దాని స్వభావానికి అనుగుణంగా ఆత్మ మసలుతుంది
ప్రకృతి, కర్మ స్వసంకల్పాన్ని నిర్దేశిస్తుంటాయి.

మహాత్ములు ఈ క్రమాన్ని మార్చుకోగలవు
వారివారి ఆత్మలే వారి విధిని తీర్చిదిద్దుతాయి.
ఆ మార్మిక సత్యాన్ని మన అజ్ఞానం దాచివేస్తుంది.
పుట్టుకతో ఏర్పడిన వికారం పుడకలతోగాని పోదు
మన కష్టాలు, బాధలు జీవుడు గుప్తంగా కల్పించేవే
ప్రతీదానికి కార్యకారణసంబంధం కనిపిస్తుంది.

సావిత్రి హృదయం వీటన్నింటిని నింపుకుంది
ఆమె కుసుమ కోమలం, కఠినం, ప్రశాంత ప్రేమమయి
కృత నిశ్చయంతో, తన స్వశక్తితో సృష్టిని
మలుపు త్రిప్పాలని పూనిక వహించింది.
అందుకై, తిరిగి రథాన్ని ఆరోహించి బయలుదేరింది
సైనికుల కోలాహలం, రథాల చప్పుళ్లు
క్రమంగా దూరమై, దూరంలో కలిసిపోయాయి.
మగతగా నిద్రిస్తున్న వసుంధర మేల్కొనసాగింది.
తన మగత వదలి, ఆమె ఆవేగాన్ని గమనించింది.
వేసవి ఆకాశం క్రింద విస్తరించిన భూములు దాటి
మండు టెండల మెరిసిపోయే పర్వతాలు దాటి
విశాల మైదనాలు, సువిశాల క్షేత్రాలు అధిగమించి
చంద్రకాంత మణులవలె మెరిసే నగరాలు దాటింది.
పచ్చపచ్చని నదుల్ని, సింహాలు సంచరించే అరణ్యాన్ని దాటి
చివరకు సాల్వదేశ సరిహద్దుల అడవులు చేరింది.
అవి అన్నీ ఘనీభవించిన ఆనందమయభూములు
అవి పవిత్రతకు శిఖరాలు, ప్రశాంతికి నెలవులు.
విధి తనకు నిర్దేశించిన సుందరప్రదేశం చేరువైంది.
తపోవన తీరాలు – ఆనందంతో పులకిస్తున్నాయి.
అక్కడనే తాను సత్యవంతుని మొదట చూసింది.
అతను స్వర్ణచంద్రికా మాధుర్యంతో, దివ్యాంశతో
భూమిపైన అవతరించినట్లు కాలాతీత సౌందర్యం,

శార్వరీయ యోగసాహిత్యం - 8

# అరవింద సావిత్రి

మార్మిక సాంకేతిక వచనకవితా ప్రబంధం

మూడవ భాగం

# విశ్వదర్శనం



అనుసృజన

మాస్టర్ శార్వరి

శార్వరి ధ్యానక్షేత్రం ప్రచురణ

# విశ్వయానం

శ్రీఅరవిందులు 1936లో ఒక అభిమానికి రాసిన లేఖలో ఇలా చెప్పారు: "'సావిత్రి' తొలిప్రతిలో ఈ ఊర్ధ్వలోకాలకు వెళ్ళడం అన్నది లేదు. అసలు సూప్రా మెంటల్ వరల్డ్ అంటే నాకొక స్థిరమైన అభిప్రాయం ఏర్పడలేదు. అందువల్ల ఆ భాగాన్ని 'సావిత్రి' కావ్యంలో చేర్చలేదు" - తర్వాత శ్రీ అరవిందులు ఈ భాగాన్ని రాసి డివైన్ కామెడీగా ప్రకటించారు- అదే విశ్వరూప దర్శనం లేక యోగి 'పరలోకదర్శనం'. ఆ తర్వాత అనేక మార్పులు కూర్పులు చేస్తూ వచ్చారు. - 1946 నాటికి ఆ పరిష్కరణ పూర్తయింది - అదే ' ది ట్రావెలర్ ఆఫ్ ది వరల్డ్స్' అన్నభాగం. అశ్వపతి ఆత్మపురోగమనంలో దర్శించిన విభూతులు, సందర్శించిన లోకాలు, విచిత్రాలు - ఇవి అన్నీ ఒక్క యోగి మాత్రమే విశ్వచైతన్య ప్రజ్ఞతో దర్శించే లోకాలు.

వీటినే పతంజలి మహర్షి 'యోగసూత్రాలు'లో అభివర్ణించారు ... ఊర్ధ్వలోకాలు, అధోలోకాలు అని. అవి ఏడు, ఇవి ఏడు. చతుర్దశ భువనాలు అంటే ఇవేనేమో! భూలోకం, భువర్లోకం, మహేంద్రలోకం, మహర్లోకం, జ్ఞానలోకం, తపోలోకం, సత్యలోకం - ఊర్ధ్వలోకాలు. నరకలోకం నుండి మేరువు వరకు నరలోకం లేదా భూలోకం. మేరువునుండి ధృవనక్షత్రం వరకు ఉన్నది అంతరిక్షం లేదా భువర్లోకం. ఆపైది దేవలోకం లేదా మహేంద్రలోకం. ఆ తర్వాతది మనలోకాన్ని సృష్టించే మహర్లోకం. ఆపైవి బ్రహ్మలోకాలు, జ్ఞాన, తపః, సత్య లోకాలు. క్రిందివి - మహాతల, రసాతల, అతల, సుతల, వితల, తలాతల, పాతాళ లోకాలు. నరకాలు మహాకాల, అంబరీష, రౌరవ, మహారౌరవ, కాలసూత్ర, అంధతమిస్త్ర. శ్రీఅరవిందులు వీటినే వర్ణించారో, మరి వేటిని వర్ణించారో విశ్లేషించి చెప్పడం కష్టం.

★ ★ ★

మహాయోగి అయిన అశ్వపతి భౌతిక బంధాలు త్రెంచుకుని, ప్రాపంచిక వాసనల నుండి విడివడి, అదృశ్యంగా నున్న ఆత్మలోకాలలోకి చేరుకున్నాడు. అక్కడ లోకాలు, విశ్వాలు, సృష్టిసూత్రాలు అన్నీ అనుభవంలోకి వచ్చాయి. ఆద్యంతాలు లేని ఆత్మ - సృష్టి అవగతమైంది. వైవిధ్యాలన్నీ ప్రేమలో కరిగి

పోయాయి. బాధలు, ఆనందాలు ఆత్మ చుట్టూ సుడులు తిరగసాగాయి. ఊహలు, కల్పనలు, భావనలు అన్నీ అక్కడ వాస్తవరూపాలు ధరించాయి. నిర్గుణ పరబ్రహ్మకు నిర్వచనం లభించింది. భౌతికత సరిహద్దుల్ని దాటిన ఆశ్వపతి దర్శించినవన్నీ సూక్ష్మలోకాలే.

భౌతిక ప్రపంచంలో వలె, అగోచర ప్రపంచంలోనూ అన్నిచోట్ల కేంద్ర బిందువులే – దేనికీ వర్తులం ఉండదు. జాగృతమైన ఆత్మ – అన్నిలోకాలను దర్శించగలదు. తానే కేంద్రబిందువు కాగలదు. తానే వలయం కాగలదు. ఈ భౌతిక ప్రపంచంలోని జయాపజయాలకు అక్కడ విలువలేదు. అన్ని బంధాలు త్రెంచుకుని, వైరాగ్యంతో ముందుకు పోవాలి. నరకం నుండి సత్యలోకానికి పయనించాలి. మనిషి ఎల్లకాలం విధికి కట్టుబడి ఉండనవసరం లేదు. విధిని దాటిపోవచ్చు. కర్మలను జయించవచ్చు. ఋషి (తన ఆత్మ చూపే మార్గంలో) అయినవాడు పరలోకాలను చేరుకోగలడు. ఈ ప్రపంచంలో ఎన్ని బాధ్యతలు వహించినా, ఎన్ని బరువులు మోసినా కడకు చేరవలసింది పరలోకాలనే. అందువల్లనే అశ్వపతి యోగి అయి ఆత్మచైతన్యం పొంది ఈ శరీరాన్ని భూలోకంలోనే వదలి, పరలోకాలకు పయనమైనాడు. ఒక్కొక్క లోకాన్నే దర్శిస్తూ, ముమ్ముందుకు సాగిపోయాడు. అశ్వపతి అనుభవాలు శ్రీఅరవిందుల అనుభవాలే. వారిరువురి అనుభవాలే మనకు అనుభూతులు, యోగానుభూతులు.

**తా**ను ఒంటరిగా సర్వం గమనిస్తూ పైకిపోసాగాడు.
తన చుట్టూ అనంత శూన్యం, ఆపైన అంతా అగోచరం
భౌతిక నేత్రంతో చూడలేనిదంతా చూడగలిగాడు
మనస్సు ఎన్నటికీ గ్రహించలేనిదాన్ని గ్రహించగలిగాడు
మనిషి ఎప్పటికీ చేయలేని పనుల్ని అక్కడ చేయవచ్చు
అపరిమిత శాంతిలో అది అపరిమిత స్పందన
భూమి అస్తిత్వానికి ఆవలనున్న ఆనందస్థితి అది
మన భావాలకు, స్వప్నాలకు మూలమైన సుస్థితి
అది ఆత్మ విస్తృత ప్రయోగాలకు అనువైన తావు
అన్ని వస్తువులకు ఆస్పదమైన ఆ ఏకత్వం నుండి
పరమాత్మ సంకల్పించిన సృష్టి ఆవిర్భవిస్తుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aravinda+Savitri**

* * *